8న అబ్దుల్‌కలాం ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి- కడప సిటీ : టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన దూదేకుల విద్యార్థులకు మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం పేరిట ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నామని దూదేకుల సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు ఖాదరయ్య, గౌరవాధ్యక్షులు ఆయిల్‌మిల్ ఓబులేస్, సంఘం సభ్యులు అజ్మతుల్లా, రిటైర్డు ప్రిన్సిపల్ మస్తాన్, నజీర్ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం 2024- 2025 అకడమిక్ ఇయర్‌లో నిర్వహించిన టెన్త్ పరీక్షల్లో 550 మార్కులు, ఇంటర్‌లో 950 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల ఎనిమిదిన కడప దూదేకుల భవన్‌లో నగదు పురస్కారాలతో పాటు, ప్రశంసా పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘీయులు హాజరు కావాలని విజప్తి చేశారు. అర్హులైన అభ్యర్థులు సెల్ 9704069249 9441276127, 9849694733 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

సిపిడబ్ల్యూ స్కీముల టెం'డర్'

నేడో, రేపో 13 స్కీములకు టెండర్లు ఓపెన్
లక్కిరెడ్డిపల్లి స్కీంపై పొలిటికల్ ఫోకస్!
అడకత్తెరలో పోకచెక్కలా ఆర్‌డబ్ల్యూఎస్

జిల్లాలోని సిపిడబ్ల్యూ స్కీముల టెండర్ల చుట్టు రాజకీయం నడుస్తోంది. ఉభయ జిల్లాలకు చెందిన అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల తమ అనుచరులకు కాంట్రాక్టుల్ని ఇప్పించుకోవాలనే ఉద్దేశంతో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లపై ఒత్తిడి పెంచుతుండడం ఆందోళన కలిగిస్తోంది. కడప జిల్లా పరిధిలోని లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యు స్కీమ్, అన్నమయ్య జిల్లాలో రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని పెనగలూరు, రాజంపేట స్కీమ్‌లపై రాజకీయ ఒత్తిళ్లు పెద్దఎత్తున ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. సిపిడబ్ల్యుస్కీమ్ తాగునీటి సరఫరా పథకం పనుల్లో అనుభవం, తక్కువకు టెండర్‌ను కోట్ చేసిన, పనుల్లో నాణ్యత కలిగిన గుత్తేదారులను కాదని, అధికార పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టాలనే కుతంత్రాలపై విమర్శల వర్షం కురుస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో సిపిడబ్ల్యు స్కీముల టెండర్ల ఓపెనింగ్ వ్యవహారం క్లైమాక్స్‌కు చేరుకుంది. జిల్లాలో కమలాపురం, యోగివేమన, బి.మ ఠం, మైదుకూరు, మాధవరం-1, కె.మాధవరం, పులివెందుల, పులివెందుల అప్‌ల్యాండ్ ఏరియా, వేంపల్లి, కె.యర్రగుడి, మైలవరం, ముద్దనూరు, కొండాపురం ప్రాంతాల్లోని సిపిడబ్ల్యు స్కీములు ఉన్నాయి. వీటికి రూ.17.90 కోట్లతో జిల్లాలోని 35 మండలాల పరిధిలో 553 పంచాయతీల పరిధిలోని 13.51 లక్షల మందికి సిపి డబ్ల్యుఎస్ స్కీముల ద్వారా శుద్ధజలాన్ని అందించడానికి ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్టుమెంట్ కాంట్రాక్టు టెండర్లు పిలిచింది. 2025 ఏప్రిల్ 11న టెండర్లు పిలిచింది. ఏప్రిల్ 26న టెండర్లు ఓపెన్ చేయడానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 13 సిపిడబ్ల్యు స్కీముల్లో 11 స్కీమ్‌లకు టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ యంత్రాంగం సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీల పేర్ల వివరాలను ప్రకటించడంలో గోప్యత పాటిస్తోంది. రాజకీయ ఒత్తిళ్లకు వెరసి గోప్యత పాటిస్తోందా, లేక డిస్క్వాలిపై బారిన పడిన కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయనే కోణంలో గోప్యతను పాటిస్తో ందనే అంశం తెలియడం లేదు.

లక్కిరెడ్డిపల్లి స్కీమ్ చుట్టూ రాజకీయం

లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యు స్కీమ్ కాంట్రాక్టు చుట్టూ రాజకీయ ఒత్తిళ్ల పతాకస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తోంది. జమ్మలమడుగుకు చెందిన ఓ కాంట్రాక్టరుకు కట్టబెట్టాలనే ఉద్దేశంతో అన్నమయ్య జిల్లాకు చెందిన కీలక రాజకీయ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. టెండరు నుంచి తప్పుకోవడానికి రూ.లక్షలాది ఆఫర్ చేసినట్లు ప్రచారంలో ఉంది. లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యు స్కీమ్ టెండరు బరిలో నిలిచిన కాంట్రాక్టర్లతో జిల్లా రాజకీయ నాయకత్వం సంప్రదింపులు చేసినట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులపై సైతం ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. డిస్క్వాలిపై వంటి కుతంత్రాలకు పాల్పడకుండా లెస్ వేసిన గుత్తేదారులకు కట్టబెడితే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.25 లక్షలు మిగిలే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. లక్కిరెడిపల్లి సిపిడబ్ల్యు స్కీమ్ టెండరు ఓపెన్ చేయడానికి ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా ఇంజనీరింగ్ యంత్రాంగం తటపటాయిస్తున్నట్లు సమాచారం.

లెస్‌దారుల గుండెల్లో ఎఎస్‌డి

సిపిడబ్ల్యు స్కీములకు అధిక లెస్ వేసిన టెండరుదారుల గుండెల్లో అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ (ఎఎస్‌డి) జమ చేయాలనే నిబంధన గుబులు రేపుతోంది. మాధవరం-1 స్కీముకు 53 శాతం లెస్ వేసిన టెండరుదారునిపై రూ.18 లక్షల మేరకు ఎఎస్‌డి జమ చేయాలనే నిబంధన అమలు చేసినట్లు సమాచారం. పలువురు కాంట్రాక్టర్లు పలు స్కీములకు అధిక శాతానికి లెస్ వేసినట్లు తెలుస్తోంది. మూడు శాతం నుంచి 53 శాతం వరకు లెస్ వేసిన కాంట్రాక్టరు గ్రామీణులకు పూర్తిస్థాయిలో ఎలా నీటిని సరఫరా చేస్తారనే కోణంలో ఎఎస్‌డి నిబంధన అమలు చేసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ యంత్రాంగం టెండర్లు ఓపెనింగ్, ఎఎస్‌డి వ్యవహారాల్లో సమర్థత ఆధా రంగా సిపిడ బ్ల్యు స్కీమలు భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

గాలివాన బీభత్సం

- అరటి పంట నేలమట్టం
- లబోదిబోమంటున్న రైతులు

బలంగా వీచిన గాలులకు నేలమట్టమైన అరటి చెట్లు

ప్రజాశక్తి - వేంపల్లె

ఒక్క సారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని మేఘాలు కమ్ముకొని వర్షంతో పాటు భారీ ఎత్తున గాలి వీచడంతో అరటి తోటలు నేలవాలాయి. దీంతో అరటి పంట సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులతో వర్షం కురిసింది. దీంతో మండలంలోని వేంపల్లె, కుప్పాలపల్లె, నందిపల్లి, టి. వెలమవారిపల్లెతో పాటు ఆయా గ్రామాల్లో సాగు చేసిన అరటి పంట వందల ఎకరాల్లో నెలకూలింది. పంట చేతికి వచ్చే సమయంలో గాలితో కూడిన వర్షం కురవడంతో అరటి చెట్లు కిందపడి పోయినట్లు రైతులు ఈశ్వరరెడ్డి, రామగంగిరెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నిమ్మ చెట్లు కూడ గాలికి కూకటి వేళ్ళతో పైకి లేచినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అరటి పంటకు ఎకరాకు రూ.2 లక్షలు పై చిలుకు పెట్టుబడి పెట్టి సాగు చేసినట్లు రైతులు తెలిపారు. ఒక వైపు ధరలు పడి పోవడంతో పాటు మరో వైపు ప్రకృతి కనెర్ర చేయడంతో రైతులకు నష్ట కలిగిందని తెలిపారు. 5 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని రూ.15 లక్షలు ఖర్చు చేసి వేంపల్లె పోలంలో అరటి సాగు చేసినట్లు కౌలు రైతు ఈశ్వరరెడ్డి తెలిపారు. అరటి పంట కోతకు వచ్చే దశలో భారీగా గాలి వీచడంతో కాయలు గల అరటి చెట్లు కిందపడి పోయినట్లు రైతు రమణారెడ్డి చెప్పారు. అకాల వర్షంతో తీవ్రమైన పంటకు నష్టం వాటిల్లింది. పలు చోట్ల చెట్లు విరిగి పడడంతో పాటు మామిడి కాయలు రాలి పోయాయి. అకాల వర్షాల వల్ల నష్టపోయిన తమను ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

గోపురాన్ని పరిశీలిస్తున్న ఆయల కమిటీ సభ్యులు

గాలి గోపురంపై పడిన పిడుగు

స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున ఉన్న శ్రీవృషబాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండకలోని ఆలయ గాలి గోపురంపై పిడుగు పడ్డింది. దీంతో గాలి గోపురం ధ్వంసం అయ్యింది. బుధవారం రాత్రి వేంపల్లెలో ఉరుములు, మెరుపులు కూడిన గాలి, వాన విచింది.బ ఉరుములు పెద్దగారావడంతో ఎద్దుల కొండపై ఉన్న ఆలయంపై పిడుగు పడింది. ఆలయంపై ఉన్న విగ్రహాలు పగిలి పోయాయి. దీంతో గురువారం వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఇఒ విశ్వనాథ్ రెడ్డి, మాజీ దేవస్థానం పాలక మండలి సభ్యుడు పివి రమణ , పూజారులు వెళ్లి పిడుగు పాటుతో దెబ్బ తిన్న గోపురాన్ని పరిశీలించారు. దీంతో గోపురంపై ఉన్న కొన్ని విగ్రహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. పిడుగు పడే సమయంలో ఆలయం సమీపంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఆలయ సిబ్బంది తెలిపారు. గోపురం దెబ్బ తిన్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు అధికారులు వెల్లడించారు.

సిపిఎం నుంచి పాపిరెడ్డి బహిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : భగత్‌సింగ్ నగర్‌కు చెందిన సిపిఎం సభ్యుడు పాపిరెడ్డిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. గురువారం మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపిరెడ్డి కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. పార్టీ సభ్యుల మధ్య ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం, పార్టీ నాయకులను గౌరవం లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం, పార్టీ ఆస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం, వ్యతిరేకులతో చేతులు కలపడం వంటి కారణాల రీత్యా పాపిరెడ్డిని కొద్ది కాలంగా పార్టీ మందలించిందన్నారు. అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం కారణంగా ఏప్రిల్ 17, 28వ తేదీల్లో రెండు నోటీసులు జారీ చేశామని, వాటికి వివరణ ఇవ్వాలని వారం రోజులు గడువు ఇచ్చామని పేర్కొన్నారు. 17వన ఇచ్చిన లెటర్‌కు వివరణ సంతృప్తికరంగా లేదని పార్టీ భావించిందన్నారు మళ్లీ 28న నోటీస్ ఇచ్చినట్టు చెప్పారు. ఈ నోటీసు మీద వివరణ ఇవ్వకపోగా పార్టీ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం, పార్టీ ప్రతిష్టని దెబ్బతీసేలా వ్యవహరించారన్నారు. ఈ కారణంగానే ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. రానున్న కాలంలో పాపిరెడ్డికి, సిపిఎంకి ఎలాంటి సంబంధం లేదని, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, పార్టీ నగర కమిటీ సభ్యులు చంద్రా రెడ్డి, కుమార స్వామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కడప అర్బన్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. 27వ డివిజన్‌లో గురువారం పెన్షన్ దారులకు ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం డివిజన్లలో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారాలు వేసి, వ్యాధులు కొని తెచ్చుకోకూడదని, చెత్తను చెత్త బండ్లకు ఇవ్వాలని స్థానిక ప్రజలకు సూచించారు. అంటు రోగాలు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మాసాపేట కూడలిలో పారిశుకార్మికులను దృశ్యాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

వైవీయూ అధ్యాపకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ అధ్యాపకుడు డాక్టర్ శివప్రసాద్ కుటుంబానికి విశ్వవిద్యాలయ సహచర అధ్యాపకులందరూ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. శివప్రసాద్ ఇటీవలే గుండెపోటుతో మృతిచెందారు. ఆయన పిల్లలకు సాయంగా వైవీయూలోని అధ్యాపకులు, ప్రిన్సిపల్ స్వచ్ఛందంగా రూ.52 వేలు సమకూర్చారు. శివప్రసాద్ కుమార్తె బి.వెంకట శివ మనోజ్ఞ పేరిట వైవీయూలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను మనోజ్ఞ ,అమె తల్లి ఎం.ప్రతిమకు అందించారు. చక్కగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. సాయం పొందినవారు విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం చేసిన అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్‌రెడ్డి, డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, ఎం.నాగార్జున రెడ్డి, డాక్టర్ శీలం రవి, డాక్టర్ ఎస్.ఖాజా పీర్, చదలవాడ వెంకటేష్, డాక్టర్ వై.హరిబాబు, డాక్టర్ సి.రాజశేఖర్, భైరవపోగు ఈరప్ప, టి. వీర కుమార్ రెడ్డి, డాక్టర్ పి.వినోద్ కుమార్, ఎం. శ్రీకాంత్, బోయ చినరాయుడు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్‌టిఎ

నిబంధనలు పక్కాగా పాటించాలి

- కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ఈ నెల 4న నీట్ యూజీ- 2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్‌టిఎ సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించి విజయవంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

- సభలో వక్తల పిలుపు
- అట్టహాసంగా మేడే ర్యాలీ
- డప్పులు, బాణాసంచా, కత్తి విన్యాసాలతో కొనసాగిన ర్యాలీ

దప్పు వాయిద్యాలకు నృత్యం చేస్తున్న కార్మికుడు

ఐక్యత చాటుతున్న కార్మిక సంఘాల, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా నగరంలో కార్మికులు, సిఐటియు, మున్సిపల్, అంగన్వాడీ, ఐఎంఎల్ హమాలీ యూనియన్, మెడికల్ రెప్స్ యూనియన్, ఐద్వా, ఆశా, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు, కార్మికులు ర్యాలీలో పెద్దఎత్తున హాజరయ్యారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ప్రారంభమై కోటిరెడ్డి సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, ఏడు రోడ్ల కూడలి మీదుగా పాతబస్టాండ్‌కు చేరుకుంది. అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ర్యాలీలో డప్పులు, బాణాసంచాలు, కత్తి విన్యాసాలు చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీకి ముందు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిఐటియు జెండాను ఐద్వా మాజీ జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకులు ఐ.ఎన్.సుబ్బమ్మ ఎగురవేశారు.

కత్తివిన్యాసంలో కళాకారులు

అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారా కార్మికుల హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. మే డే స్ఫూర్తితో ఈ నెల 20 నిర్వహించే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులపై పని భారాలు, పని గంటలు పెంచుతూ ఉన్నారని విమర్శించారు. ఆహార ఉత్పత్తుల ధరలు పెంచూతూ పోతున్నారని, ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతూ ఉందని తెలిపారు. ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని చెప్పారు. బిజెపి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజిస్తూ ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులకు ఉసిగొలుపుతుందని విమర్శించారు. భాష, మతం, కులం పేరుతో ప్రాంతీయ అసమానతలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. కాశ్మీర్‌లో టెర్రరిస్టులు దాడి చేస్తూ కాపాడిన ముస్లిములను టెర్రరిస్టులు చూస్తుందని తెలిపారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ కార్మికులకు కేవలం రూ.8వేలు, 9 వేలు వేతనాలు ఉండడంతో దుర్బర జీవితం గడుపుతున్నారని చెప్పారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనాలో నష్టపోయామని కార్పొరేట్ కంపెనీలు కార్మికులను 10,12 గంటలు పని చేయిస్తున్నాయని పేర్కొన్నారు.

సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాలరాస్తే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. మోడీ వారంలో 100 గంటలు పని చేస్తున్నానని చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఎక్కడ పని చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఉదోగ్యోన్నతులు కల్పించాలని తెలిపారు. తెలంగాణాలో వేసవి సెలవులు ఇస్తే, మన రాష్ట్రంలో ఇంతవరకు అంగన్‌వాడీలకు ప్రకటించలేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సిఎం చంద్రబాబును శంకరగిరి మాన్యాలకు పంపుతామని హెచ్చరించారు.

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవి మాట్లాడుతూ సమస్యల పరిష్కారినికి మున్సిపల్ కార్మికులు పోరాటాలు చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆప్కాస్ తీసుకువస్తే ఈ ప్రభుత్వం రద్దు చేస్తుందని తెలిపారు. అందరిని కలుపుకుని పోరాటాలు చేస్తామన్నారు.

ఐద్వా మాజీ జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకురాలు ఐ.ఎన్.సుబ్బమ్మ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తే చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల జోలికి వస్తే ప్రభుత్వాలు కూలిపోతాయనే రీతిలో పోరాటాలు ఉండాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామమోహన్, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కంచుపాటి తిరుపాల్, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు సిఐలు బదిలీలు

ప్రజాశక్తి -కడప అర్బన్

జిల్లాలో పనిచేస్తున్న పలువురు సిఐలను బదిలీ చేస్తూ ఎస్‌పి అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మైదుకూరు సిఐ శ్రీ హరి కడప సిసిఎస్-2 సిఐగా, సిసిఎస్-2 సిఐగా ఉన్న రెడ్డప్ప కడప తాలూకా సిఐగా బదిలీ చేశారు. తాలూకా సిఐ వెంకటేశ్వర్లు విఆర్‌కు, ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సిఐ రమణారెడ్డి మైదుకూరు అర్బన్ సిఐగా బదిలీ చేశారు. అన్నమయ్య జిల్లా విఆర్‌లో ఉన్న రియాజ్ అహ్మద్ ఫ్యాక్షన్ జోన్ సిఐగా , విఆర్ కడపలో ఉన్న వెంకట కుమార్ ఫ్యాక్షన్ జోన్ కడప సిఐ బదిలీ చేశారు. వెంటనే సంబంధిత స్టేషన్‌లలో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో ఎస్‌పి పేర్కొన్నారు. **వన్‌టౌన్ నూతన ఎస్ఐగా ప్రతాప్‌రెడ్డి..** కడప వన్ టౌన్ నూతన ఎస్‌ఐగా ప్రతాప్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లలో పని చేశారు. శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

వేసవి హంగామా ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్ : మున్సిపల్ హై స్కూల్ మెయిన్‌లో కడప బాలోత్సవం వారి వేసవి హంగామా ప్రారంభమైంది. చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, సంగీతం, ఇంద్రజాల ప్రదర్శన విషయాలపై హై స్కూలు వివిద్యార్థులకు వేసవిలో వినోదం, విజ్ఞానం అంశాలుగా సమర్ క్యాంపును మండల విద్యాధికారి గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో సమయాన్ని సద్వినియోగం చేస్తూ విద్యార్థిని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలిగి తీసేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతుందని చెప్పారు. సొంత ఆలోచన శైలిని, విశ్లేషణా సామర్థ్యాన్ని అందించడానికి ఈ బాలోత్సవం వేసవి హంగామా కార్యక్రమం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ార్యక్ర మంలో కడప బాలోత్సవం అధ్యక్షులు గోపాల్, అరుణ, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు శామీర్, శివరాం పాఠశాల హెచ్ఎం నాగమణి, టీచర్ చంద్రశేఖర్, శ్రీను, కృపా వేణి, రంగనాయకులు పాల్గొన్నారు.

సిపిఎం కలసపాడు మండల కార్యదర్శి ప్రవీణ్ మృతి

ప్రజాశక్తి-కాశినాయన

సిపిఎం కలసపాడు మండల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతిచెందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వగ సభ్యులు అన్వేష్, మండల నాయకులు గురవయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య సిపిఎం జెండాను ఆయన మృతదేహంపై కప్పి నివాళులర్పించారు. ప్రవీణ్‌కుమార్ ప్రజా సమస్యలపై నిరంతరమూ పోరాడేవారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులుపాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎంలో కేజీసెట్-కె25 పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కేజీసెట్ 2కె25 అవగాహన పరీక్షలు నిర్వహించారు. గురువారం ఉదయం, మధ్యాహ్నం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. రాయలసీమలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 2,200 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్. ప్రసాద్ పేర్కొన్నారు. . ఈనెల 2,3 తేదీల్లో కూడా పరీక్ష ఉంటాయని చెప్పారు. ఎవరైనా కేజీసెట్ 2కె25కు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు ఉంటే, వారు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా పరీక్షలకు రావచ్చునని సెట్ కన్వీనర్ హరికృష్ణ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు, వనరుల పట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. అలాగే కేజీ సెట్ 2కె 25 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలను సందర్శించి పరీక్ష రాయడం పట్ల కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కేజీ సెట్ ద్వారా ప్రతి సంవత్సరం విజయం సాధించిన వారికి ఉచిత విద్య, వసతి, ఇపిఎ సెట్ ద్వారా సాధించిన ర్యాంక్ ఆధారంగా అభ్యర్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ వీ.ఎస్.ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్, కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి. రత్నమ్మ, ట్రైనింగ్ ఆండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగ సీనియర్ ఆఫీసర్ ఆర్ నాగరాజు, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ టి. కిషోర్ కుమార్, కేజీసెట్-2కె25, నిర్వాహక సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, టెక్నికల్ స్టాఫ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నల్సా పథకాలపై సమావేశం

ప్రజాశక్తి - కడప : జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో గురువారం నల్సా పథకాలపై న్యాయ సేవల సభ్యులకు త్రైమాసిక సమావేశాన్ని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షణ హక్కు, విద్య హక్కు, వినికిడి హక్కు, గోప్యత హక్కు, మనుగడ హక్కు, పాల్గొనే హక్కు, సురక్షితమైన పర్యావరణ హక్కు, సమాన అవకాశాల హక్కు, మార్గదర్శకత్వం హక్కు వంటి వాటిపై వివరించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, ఉచిత న్యాయ సాయం మొదలగు అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఎస్ ప్రసాద్, డిస్ట్రిక్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, నల్సా పథకాలపై న్యాయ సేవల సభ్యులు, పారా లీగల్ వాలంటరీలు మరియు పానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే సంబరాలు

కడప సిపిఎం కార్యాలయ వద్ద జెండాఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు, శ్రామికులు ఘనంగా జరుపుకున్నారు. వామపక్షాలు, వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా వాడవాడలా అరుణ పతాకం రెపరెపలాడింది. కార్మికులు ఎర్రజెండాలు చేతపట్టి ఎక్కడికక్కడ దండుగా కదిలారు. ప్రదర్శనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలపై నిప్పులు చెరిగారు.

ప్రజాశక్తి-కడప అర్బన్

కార్మికుల పీకలపై వేలాడే కత్తులే న్యూ లేబర్ కోడ్లు, 12 గంటలు పని చేయించుకునే స్వేచ్ఛ పారిశ్రామిక అధిపతులకు ఇచ్చారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం నూతన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు కార్మిక సంఘాల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, ఎన్డిఎ కూటమి కార్మికుల హక్కులను కాలవస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాల సంస్కరణలు తీసుకుని వచ్చి ఆధునిక బానిసత్వాన్ని ప్రవేశపెట్టారన్నారు. **సుందరయ్య నగర్‌లో..:** సుందరయ్య నగర్ కాలనీలో సిఐటియు జెండాను ఐక్యవేదిక నాయకులు బి.లక్ష్మీ రాజా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకర రవి, నాయకులు ప్రకాష్, సుంకర కిరణ్, సుందరయ్య నగర్, నాయకులు ఓబులేష్ మహేష్, శంకర్, బాలు, గంగన్న, దినేష్, మహిళలు గంగమ్మ లక్ష్మీ దేవి చాన్ సుబ్బమ్మ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. **బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో..:** మేడే పురస్కరించుకుని కార్మిక జెండాను ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి కళ్యాణ్ సుధాకర్ ఆవిష్కరించారు. గురువారం బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా ఆవిష్కరణలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆకుల సుబ్బారావు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. **యుటిఎఫ్ కార్యాలయంలో :** యుటిఎఫ్ కడప జిల్లా కార్యాలయం వద్ద మేడే సందర్భంగా యుటిఎఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కార్మికులపై ప్రయోగించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూతు ఆరోగ్య మేరీ, కృష్ణారెడ్డి కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, చంద్రశేఖర్, కేదార్నాథ్, శివ శంకర్, శివకుమార్ రాజు, ప్రకాష్ బాబు, అనిల్ కుమార్, రామకేశవ, వీరనారాయణ ,దేవదత్తం, గంగన్న, ప్రధానోపాధ్యాయులు గంగరాజు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో సమస్యలపై పోరాడుదాం

కడప : మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం సాగిస్తామని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా వెంకట రాజశేఖరరెడ్డి అన్నారు. డిసిసి కార్యాలయంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా వెంకట రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. కార్మిక విభాగం జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగం ఉపాధ్యక్షులు, ఫైరోస్ హుస్సేన్ జిల్లా కార్మిక విభాగం ఉపాధ్యక్షులు, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు, సయ్యద్ గౌస్ పీర్ డిసిసి ప్రధాన కార్యదర్శి, భువన్ ఏకాదశి రెడ్డి, డిసిసి కార్యదర్శి, ముబారక్ భాషా, కడప నగరం మైనార్టీ అధ్యక్షులు, సంజయ్ కాంత, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హరి ప్రసాద్, మనోజ్ కుమార్,హమీద్, గద్దె సునీత పాల్గొన్నారు. **డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో.. :** జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో, కడప ఎపిఎస్ఆర్‌టిసి గ్యారేజ్‌లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సెక్రటరీ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు. **అట్లూరు :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అట్లూరు మండలం క్రాస్ రోడ్, దేవ నగర్ కమలకురు బిసి కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం అట్లూరు మండల కార్యదర్శి ఇ.రమణయ్య, పి.రవిచంద్ర, పి. ప్రశాంత్, గోపయ్య, ఏ. దుర్గమ్మ, బి.స్వప్న, వి.లతమ్మ పాల్గొన్నారు. **బద్వేలు :** మేడేను పట్టణ కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు పతాకా విష్కరణలు ప్రభుత్వ కార్యాలయాలు, కార్మికులు పనిచేసే ప్రదేశాలు, కార్మికులు నివాస ప్రాంతాలలో ఆయా యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మేడే విశిష్టతపై కె.నాగేంద్రబాబు అధ్యక్షతన సభ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు,

జమ్మలమడుగు : నినాదాలు చేస్తున్న కార్మికులు

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, బద్వేలు మండలం అధ్యక్షులు దేవానందం, నాయకులు క్రిస్టఫర్, మస్తాన్ వలి,శివ ప్రసాద్, శేఖర్ యాదవ్, కంచిరెడ్డి, తిరుపాల్ రెడ్డి, పెంచలయ్య, సుధాకర్, చక్రపాణి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి. సి కొండయ్య, సబ్ డివిజన్ అధ్యక్షులు రఫీ, ప్రవీణ్ కుమార్, యుఇఇయు నాయకులు నాగరాజు, ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి షేక్ అన్వర్ బాష, ప్రజానాట్య మండలి నాయకులు చంద్ర పాల్గొన్నారు.

'మేడే' స్ఫూర్తితో ఊరి బడి కోసం ఉద్యమిస్తాం : యుటిఎఫ్

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఊరి బడిని కాపాడుకునేందుకు 'మే డే' స్ఫూర్తితో ఉద్యమిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ పాలకవర్గాలను హెచ్చరించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్.దేవానందం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా

ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద..

కార్యదర్శి టి.శివప్రసాద్, బద్వేలు మండల అధ్యక్షుడు ఎస్.దేవానందం, గోపవరం మండల అధ్యక్షుడు పి.తిరుపాల్‌రెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య, నాయకులు కె.ఈశ్వరయ్య, సి.కంచిరెడ్డి, వీరదాసరి క్రిస్టఫర్, పి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.మస్తాన్ వలి, పి.చక్రపాణి, ఎస్.బాలయ్య, ఎస్.ఎం.డి గౌస్, టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, డి.కొండయ్య, రాజారావు, పి.రవి సుధాకర్ బాబు, ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పులివెందుల అంబకపల్లి రోడ్డులో ఉన్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ భవనంలో గురువారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు యూని యన్ నాయకులు జెండా ఎగురవేశారు. డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.అశోక్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో 1104 యూనియన్ ప్రెసిడెంట్ ఎం.పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం, సెక్రెటరీ ఎంవి సుదర్శన్, జి.గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమ్‌చంద్ర, ట్రెజరీ ఎఆర్ రత్నం పాల్గొన్నారు. **ముద్దనూరు :** కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు హైమావతి, చంద్రకళ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర, ఓబులేసు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎల్లయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే డే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని సిఐటియు సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. ఐదు రోడ్ల కూడలిలో జెండాను గురువారం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గండి గురయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుందరయ్య కాలనీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పంచాయతీ కార్మికులు, హమాలీ వర్కర్స్ యూనియన్, వైజిఆర్ కాలనీలో సిఐటియు నాయకులు గండి సునీల్‌కుమార్, ప్రసాద్, భాస్కర్, రవి జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, కార్మిక సంఘ నాయకులు గురుబ్రహ్మం, శ్రీనివాసులు, చిన్నప్ప, వెంకటసుబ్బయ్య, రాజమ్మ, గురయ్య, మునెయ్య, వెంకట రామిరెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్, అరవింద్, ఆటో యూనియన్ నాయకులు బాబు, రాజా పాల్గొన్నారు. **చాపాడు :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పురస్కరించుకొని మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ జండాను జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో అమర వీరుల త్యాగ ఫలితమే 8 గంటల పని విధానం వచ్చిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక

బద్వేల్ : నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, వీటిపై కార్మిక వర్గంతో పాటు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. విద్యా శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణరెడ్డి, తవ్వా ఓబులరెడ్డి, యుటిఎఫ్ మైదుకూరు, మఠం నాయకులు వనమాల రాము, గంగులయ్య, రామ్‌నాయక్, గురయ్య పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటాయని సిఐటియు నాయకులు తెలిపారు. రాజుపాలెం మండలం రెవెన్యూ కార్యాలయం వద్ద మేడే దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుర్రం డేవిడ్‌రాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు వెంకట్రావు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** మే డే వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గఫూర్ డ్రైవింగ్ స్కూల్ కార్యాలయం వద్ద సిఐటియు ఏరియా కార్యదర్శి గఫూర్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సలీమా, సుధా పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మే డే వేడుకలను సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి విజయ్, జి.ఏసుదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల్లో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. ర్యాలీ నిర్వహించి, ఆటో స్టాండ్ వద్ద ముందుగా జెండా ఆవిష్కరణను అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కే లక్ష్మీదేవిచే, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న, జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్‌బాషాచే కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ.వినయ్‌కుమార్, అబ్రహం, రవి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాగ్యమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు. **చేనేత రంగం ఆధ్వర్యంలో..:** అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గురువారం 139 మేడే సందర్భంగా మైలవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండయ్య, సంజీవరాయుడు, దాసు, లక్ష్మీనారాయణ, మోహన్, నాగన్న, ఓబయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కడప బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద..

మైదుకూరు యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

కడప యుటిఎఫ్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పులివెందులలో సిఐటియు ఆధ్వర్యంలో..

ముద్దనూరు సిఐటియు ఆధ్వర్యంలో..

కడప, పులివెందుల అంటే ఒకప్పుడు అభివృద్ధి

నేడు గంజాయి, జూదం, అక్రమ మైనింగ్‌కు అడ్డా : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఒకప్పుడు కడప, పులివెందుల అంటే అభివృద్ధి కనిపించేదని, నేడు గంజాయి, జూదం, అక్రమ మైనింగ్ దర్శనమిస్తున్నాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ కళాశాల ముందున్న వైఎస్ఆర్ పేరు తొలగించగలరేమోగాని ప్రజల్లో గుండెల్లోనే వైఎస్ఆర్ ఉన్నాడని తెలిపారు. ఇటీవల అకాల వర్షాలతో లింగాల మండలంలో చోటు చేసుకున్న ఉద్యాన పంటల నష్టాన్ని చూసిన జగన్‌మోహన్ రెడ్డి రైతులకు పరిహారం ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని, హెక్టారుకు రూ.20వేలు అందిస్తూ అందుకు సంబంధించి డీడీలు కూడా రైతుల పేరు మీద ఇవ్వడం జరిగిందని, వారంలోపు నష్టపోయిన అన్ని రకాల ఉద్యాన పంటల రైతులకు అందించనున్నట్లు తెలిపారు. త ద్వారా 630 మంది రైతులకు రూ.1.14కోట్ల పరిహారాన్ని డీడీల రూపంలో అందజేస్తున్నామన్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న సాయాన్ని చూసి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుచి తన బాధ్యతను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంత అరటి రైతుల కోసం రూ.26 కోట్లతో వైసిపి ప్రభుత్వం కోల్డ్ స్టోరేజి నిర్మిస్తే వినియోగంలోకి తీసుకురాలేక కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిం చారు. పంటలు దెబ్బ తిని నెలపై అవుతున్నా ఇప్పటికీ ఇన్‌పుట్ సబ్సిడీ గాని నష్ట పరిహారం గాని ఇవ్వలేదన్నారు. దీన్ని బట్టి రైతులపై ఏ మేరకు ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని పేర్కొన్నారు. పులివెందులలో రూ.30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారని, దాన్ని విని యోగంలోకి తీసుకురాలేకపోతున్నారని విమర్శించారు. మెడికల్ కాలేజ్ నిర్మించి 50 సీట్లు మంజూరు అయ్యేలా వైసిపి ప్రభుత్వం చేస్తే.. వచ్చిన సీట్లను వద్దని రాసి పంపించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిది అన్నారు. మెడికల్ కాలేజీ మెయిన్ గేట్‌కు ఉన్న వైఎస్ఆర్ పేరు తొలగిస్తారేమో కానీ ఈ ప్రాంత ప్రజల్లో ఆయనకున్న స్థానాన్ని చెరిపి వేయలేరన్నారు. చెయ్యని పనులు చేసినట్లు కూటమి ప్రభుత్వం చెప్పుకుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గండి క్షేత్రంలో రూ.26 కోట్లతో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తే పెండిం గ్‌లో ఉన్న ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్‌ను కూడా పూర్తి చేయలేని దయనీయ పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో గంజాయి రవాణా, జూదం విస్తృతంగా పెరిగిపో యిం దన్నారు. పులివెందుల ప్రాంతంలో నో లా అండ్ ఆర్డర్ అన్నారు. పోలీస్ వ్యవస్థ కాస్తా పొలిటికల్ పోలీస్ వ్యవస్థగా మారిం దని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం మద్యపానాన్ని కట్టడి చేస్తే ఈ ప్రభుత్వం విచ్చలవిడి చేసిం దన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు మేలు కలిగే కార్యక్రమాలు చేయాలని సూచించారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, సింహాద్రిపురం మండల ఇన్‌ఛార్జి శ్రీకాంత్ రెడ్డి, లింగాల మండల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం పలువురిని పరామర్శించారు. ముందుగా గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో వారి కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు చేశారు. కుప్పం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఅంకాలమ్మ ఆలయంలో కుంభాభిషేక మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సురభి గ్రామ సర్పంచ్ బయనబోయిన రవణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. ఇటీవల టిడిపి అల్లరిమూకల దాడిలో గాయపడిన వైసిపి మండల ఉపాధ్యక్షుడు రాంబాబును పరామర్శించి, దాడి జరిగిన తీరును తెలుసుకున్నారు. వైసిపి కార్యకర్తలపై దాడులు చేస్తే ఇక మీదట సహించేది లేదన్నారు. కార్యకర్తల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న నాయకులు, కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి మండల శాఖ అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయ రెడ్డి, కే రాజుపల్లి శంకర్‌రెడ్డి, లోమడ రామాంజనేయరెడ్డి, లోమడ జనార్దన్‌రెడ్డి, సూరి రెడ్డి, చెన్నారెడ్డి ఎంపీపీ మాధవి బాలకృష్ణ, మాజీ ఉప మండల అధ్యక్షుడు సభాపతి నాయుడు, సర్పంచ్‌లు శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, శ్రీధర్‌రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మసాగర్‌లో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌లో తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజగోపాల్ అనే వ్యక్తి మృతి చెందాడు. గురువారం బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వచ్చి రిజర్వాయర్ వద్ద స్నానం చేస్తుండగా కాలుజారి రిజర్వాయర్లో పడి కనిపించకుండా పోయాడు. బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ చంద్రశేఖర్, ఎఎస్ఐ గుర్రప్ప, కానిస్టేబుల్ ఓబులయ్య సంఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు. వారు మృతదేహాన్ని వెలికితీశారు. కేసు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న మధుసూదనరెడ్డి

రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - ముద్దనూరు

సామాజిక సేవ కార్యకర్త, మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం, అన్నప్రసాద వితరణ చేశారు. గురువారం ఆయన నివాసం వద్ద తన కుమారుడు యువనాయకులు గుణవంతరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కార్యకర్తల మధ్య మధుసూదనరెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రక్తదానం చేసేందుకు యువత, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. రక్త దాతలకు సిఐ దస్తగిరి, తహశీల్దార్ వరదకిషోర్ రెడ్డి సర్టిఫికెట్లు, జ్యూస్, పండ్లు అందజేశారు. ట్రాక్టర్ల ద్వారా నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు మధుసూదనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి కాంతమ్మ, నాయకులు కటికరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్యదర్శిగా రామసుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె పంచాయతీ కార్యదర్శిగా రామసుబ్బారెడ్డి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పిటిసి ఎం.రవి కుమార్‌రెడ్డి కలెక్టర్‌ను కలిసి పంచాయతీ సమస్యలను వివరించారు. వెంటనే కార్యదర్శిని నియమించాలని కోరారు. వేంపల్లెకు పంచాయతీ కార్యదర్శిని నియమించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేలి నుండి వేంపల్లెకు బదిలీ అయిన రామసుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి పెడతానని తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శిని వైసిపి నేత పద్మా రాజ్‌కుమార్ శాలువతో సత్కరించారు. ఎట్టకేలకు పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించడంతో ప్రజలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

PASSPORT MISSING

I, MADDELA LAKSHMI DEVI W/O. LATE DEVADASU, R/O. D.No.0. HW, CHENNAMUKKAPALLI(V), KHAJIPET(M), YSR Kadapa District, A.P. have lost my Passport bearing No: R2820314 valid up to 20/07/2027, issued by Regional Passport Office, Vijayawada. while travelling by bike from my house chennamukkapalli to khajipet by auto and I see my bag in khajipet bus stand misplaced my bag in auto. If anybody found please contact above address.

కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

ప్రజాశక్తి - వేంపల్లె

పంచాయతీ పారిశుధ్య కార్మికులను పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి సత్కరించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. పారిశుధ్య కార్మికులు ప్రకాశం, గంగమ్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కార్మికుడి శ్రమ వెలకట్టలేనిదన్నారు. మానవ నాగరికత ప్రస్థానం అంతా కార్మికుల కష్టంతోనే అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవ తల్లి సేవకంటే ఎక్కువ అన్నారు. కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, వేమయ్య, బద్రినాథ్, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బిజెపి నాయకులు దాడి చేయడం అప్రజాస్వామికం, పిరికిపంద చర్య అని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ కాంగ్రెసు పార్టీ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిజెపి నాయకులు కోడిగుడ్లు, టమోటాలతో దాడి చేయడం శోచనీయమన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో 4వ రోజు విద్యార్థులకు జనరల్ నాలెడ్జి, నీతి కథలను గ్రంథాలయ అధికారి జె శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రత్యేక అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Addl. SENIOR CIVIL JUDGE AT KADAPA
E.P.No. 23/2024
O.S.No. 90/2023

Nagadasari Anantha Keshava Rao, S/o N.Chenna Krishnaiah, D.No.1-2099, Age 41, Prakash Nagar, Kadapa City, Kadapa District.
...Plaintiff

Vs

Yanala Rama Krishnaiah, S/o Y.Ranganayakulu, D.No.301/26-3-A, age 50, Akkayapalli, Kadapa City, Kadapa Dist.
...Defendant

NOTICE

పై నంబరులో ప్రతివాదికి నోటీసు గాను 9.5.2025 తేదీన వాయిదా వున్నది. ప్రతివాదికి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు వాయిదాకు హాజరు అయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షంలో ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

//By Order of the Court//
P.PRATHAP REDDY,
B.A.,B.L.,
Advocate,
Kadapa.
Cell: 9912131399.

నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వ సాయం

- టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రకృతి విపత్తులో నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నష్టపోయిన రైతులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ తరపున రూ.కోటి 14 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కొన్ని విషయాలపై ఆయన మాట్లాడారని, అది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నష్టపోయిన రైతులకు రెండుమూడు రోజుల్లోనే సాయాన్ని అందించనుందన్నారు. ఉపాధి పథకం కింద రూ.75,000 ఖర్చు చేసి మొక్కలు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు. తాము, కలెక్టర్ కలిసి నష్టపోయిన రైతులకు బీమా రావాలనే ఉద్దేశంతో ఆ కంపెనీతో మాట్లాడుతున్నామని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరుని తీసివేయడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో పెండింగ్‌లో పెట్టిన పనులు చేయించేందుకు అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. పులివెందులలో జూదం, మట్కాను పూర్తిగా రూపుమాపామన్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. రైతులకు ఈరోజు హెక్టార్‌కు రూ.20,000 వైసిపి ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తామని అన్నారు.

ఎస్ఐ కృష్ణయ్య బదిలీ, ఘన సన్మానం

ప్రజాశక్తి - చక్రాయపేట

చక్రాయపేట ఎస్ఐగా పనిచేసి బదిలీ అయిన జివి కృష్ణయ్యను మండల టిడిపి కార్యకర్తలు గురువారం ఘనంగా సన్మానించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గతేడాది ఆగస్టు 12న ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన తన వృత్తి ధర్మం ప్రకారం విధులు నిర్వహించారన్నారు. కృష్ణయ్య కడప డిసిఆర్‌ఎంకు బదిలీ అయ్యారు. బ్రహ్మంగారిమఠం ఎస్ఐ చంద్రశేఖర్ చక్రాయపేట ఎస్ఐగా త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నట్టు తెలిసింది. సన్మాన కార్యక్రమంలో లోమడ భాస్కర్‌రెడ్డి ఎల్‌బిఆర్, పట్టం అశోక్‌కుమార్, కొండప్పగారి పల్లె వెంకటరామిరెడ్డి, రంగ సముద్రం శంకర్‌రెడ్డి, రంగసముద్రం యోగేశ్వర్‌రెడ్డి గంగారపు ప్రసాద్‌రెడ్డి, టిసి గంగిరెడ్డి, క్రిష్ణగిరి రమేష్, అద్దాలమర్రి రఘునాథరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు జరుగుతున్నందున ఉలిమెల్ల రోడ్డు పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఎఇఇ జగదీశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం యథావిధిగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
OFFICE OF THE PRINCIPAL /ADDL.DME,
GOVERNMENT MEDICAL COLLEGE :: KADAPA

RECRUITMENT TO VARIOUS POSTS IN SUPER SPECIALITY HOSPITAL, KADAPA ON CONTRACT & OUTSOURCING BASIS
Notification No.01/SSH/ KDP/2025 dated 30.04.2025

Applications are invited from the eligible candidates for recruitment to various posts in the Super Speciality Hospital, Kadapa erstwhile YSR Kadapa District Contract & Outsourcing basis initially for a period of one year.

Application form and other details (Prospectus) are available in YSR Kadapa District website :**https://kadapa.ap.gov.in.** interested and eligible candidates are directed to download the application form from the above website and submit their filled in applications in O/o. the Principal/Addl.DME, Govt. Medical College, Kadapa from **10.05.2025 to 20.05.2025** between 10:30 AM to 5:00 PM (except public holidays).

Sd/- Principal/Addl.DME
Govt. Medical College,
Kadapa

Sd/- District Collector & Magistrate
YSR District, Kadapa.